# శ్రీనాయుక్కం



ఓ. విజయభాస్కర్

# జీవన్నాటకం

## మొదటి రంగం

(తెర లేచేసరికి రంగస్థలమంతా చిక్కని చీకటి అలుముకుని ఉంది. అంతటా నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దంలోంచి ఎన్నో జంతువుల హాహాకారాలు, అరుపులు వినిపిస్తున్నాయి. కాస్సేపటికి ఓ ఏనుగు రంగస్థలంపైకి వచ్చి –)

**గజరాజు :** ప్రభూ! దేవ దేవా! ఈ భూమండలం మీదున్న సకల జీవరాశులు మీ దర్శనం కోసం వచ్చాయి. కనికరించి కనిపించు ప్రభూ! దర్శనాన్ని ప్రసాదించు దేవా! (రంగస్థలంపై ఒక దివ్యతేజస్సు గోచరమైంది. ఆ తేజస్సు సృష్టికర్త అయిన భగవానునిది)

**భగ :** గజరాజా! ఏమిటా కోలాహలం!

**గజ :** ప్రభూ! అనంతకోటి జీవరాశులు వాటి వాటి గోడును వినిపించాలని వచ్చాయి ప్రభూ!

**భగ :** ఈ గ్రహరాశుల్నీ, నక్షత్ర మండలాన్ని, అష్టదిక్కుల్ని, శబ్ద, స్పర్శ, రూప రసగంధ సమన్వితాలైన పంచభూతాలనీ వారికోసమే కదా సృష్టించాను. వాళ్ళ ఆనందంకోసం సంగీత, సాహిత్య, నాట్య, శిల్ప, కళా, విలాసాల్ని ఆవిష్కరించాను. వారి తృప్తికోసమే నవరసాల్ని పొందుపరచాను. ప్రకృతిని సకల ప్రయోజనకారిగా తీర్చిదిద్ది వారిసేవకోసం వినియోగించాను. వీటన్నింటినీ సమంగా అనుభవిస్తూ, కాలాన్ని ఆనందంగా వెళ్ళదీయకుండా ఇంతలో ఏం జరిగిందని ఇలా హృదయ విదారకంగా ఆర్తనాదాలు చేస్తున్నారు.

**గజ :** ప్రభూ! మానవులకు, కోతులకు, కుక్కలకు, గాడిదలకు మాలాంటి మరికొన్ని చతుష్పాదులకు నలుబది సంవత్సరాలు ఆయువుగా నిర్ణయించి అంతకాలం తప్పనిసరిగా బ్రతకమని ఆజ్ఞాపించారు.

**భగ :** అవును! ఆ ఆజ్ఞపై ఇప్పుడొచ్చిన సందేహమేమి?

**గజ :** అది వారిద్వారానే వింటేనే బాగుంటుంది ప్రభూ....

**భగ :** అయితే కొందరిని మాత్రమే ముఖ్యులను రమ్మని చెప్పు.

(గజరాజు సైగచేయగా గాడిద – కుక్క – కోతి వచ్చాయి.)

**గజ :** ప్రభూ! నాకులాగానే వీటికి కూడా వాక్కును ప్రసాదించండి! వాళ్ళ ఘోషను వినిపిస్తారు.

**భగ :** తథాస్తు.

# రెండవ రంగం

(కనిపించేది జగన్నాధరావు ఇల్లు – జగన్నాధం వయసు నలభై పైచిలుకు. అతని భార్య పార్వతమ్మ లోపలినుంచీ బయటికి వచ్చి గుమ్మందాకా వెళ్ళి ఎదురుచూసి మళ్ళీలోపలికి వెళ్ళబోతుండగా జగన్నాధం తల్లి, చెల్లెలు రాజ్యం లోపలినుంచీ ఎదురయ్యారు – ఆమె వంక నిరసనగా చూశారు. ఆమె తల వంచుకొని లోపలికి వెళ్ళింది – వాళ్ళిద్దరూ గుమ్మంవైపు వెళ్ళిచూస్తున్నారు. ఈలోగా జగన్నాధం తండ్రి పెరట్లోంచి వచ్చాడు)

**తండ్రి** : వీడింకా రాలేదేమిటి?

**తల్లి** : ఏదీ! ఇంతవరకూ అంతులేడు....

**తండ్రి** : ఆ ఏముందీ... మామూలేగా వాడికోసం మనం ఎలాగూ చచ్చినట్లు ఎదురు చూస్తామని తెలుసుగా వెధవకి... మురిపిస్తుంటాడు... వస్తాడులే...

**తల్లి** : నిజమే.. ప్రతినెలా ఫస్ట్ తారీఖునాడు ఈ భాగోతం మనకు అలవాటేగా! అవ్వవడికింది తాతమొలతాడికి సరిపోయిందని, ఏదో లక్షలు లక్షలు తెచ్చి మనచేతిలో పడేస్తున్నట్లు నలుగురూ అనుకోవడం... (భార్య బియ్యం చేటతో వచ్చింది – ఆమెను చూస్తూ అన్నది) వాడేమో ముష్టి పడేసినట్లు ఎంతో కొంత పడేయటం ఆ మాత్రం భాగ్యానికి మనం కళ్ళుకాయలు కాసినట్లు ఎదురుచూడటం... వెధవ బతుకు వెధవ బతుకని.

**తండ్రి** : వెధవ బ్రతుకు కాదే – కుక్కబతుకు. ఈవిడగారు ఎప్పుడూ వండి వడ్డిస్తుందాని ఎదురుచూడాలి. వాడెప్పుడు వచ్చి నాలుగు రూపాయలు దులిపేస్తాడాని ఎదురుచూడాలి. ఇది కుక్క బతుకుకాదూ!

**పార్వ** : ఎందుకండీ అలా నోరుపారేసుకుంటారు... ఈ ఇంటికోసం ఆయనెంత కష్టపడుతున్నారో ఎలా రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారో మీకు తెలీదా!

**తండ్రి** : మేమెంత రెక్కలు ముక్కలు చేసుకొనివుంటే నీమొగుడింత వాడైవుంటాడు. అమ్మా నాన్నలకు ముద్దపడేయడం ఊరికి ఉపకారం చేసినట్లుగాదు.

**తల్లి** : చిన్నప్పుడు అన్నం తినడానికి, పెద్దయ్యాక అన్నం పెట్టడానికి తల్లిదండ్రుల్ని ఏడిపిస్తుంటారు పిల్లలు. వీడేం బాగుపడతాడులేఁ?

**పార్వ** : ఎందుకండీ ఆయన్నలా ఆడిపోసుకుంటారు. ఇప్పుడాయన ఏంచేసాడని.

**రాజ్య** : అన్నయ్య మీద ఈగవాలనీయదమ్మా వదిన! (మూతివిరుస్తూ)

**తల్లి** : అంటే ఈవిడగారి కంటికి మనం ఈగల్లా దోమల్లా కనబడుతున్నామన్నమాట.

**పార్వ** : (కంగారుగా నొచ్చుకుంటూ) అయ్యయ్యో! నేను అలా అనలేదండీ.

**తండ్రి** : ఎలా అన్నా నీ ఉద్దేశ్యం మాకు అర్థమైందిలేమ్మా...

**తల్లి** : దాన్నోట్లో నోరుపెట్టకే తల్లీ.... మొగుడికి ఎక్కించేసినా ఎక్కించేయగలదు.

# మూడవ రంగం

(జగన్నాథంకి అరవై దాటింది - రంగస్థలం సూర్యప్రకాష్ ఇల్లు - విలాసవంతంగా ఉంది. టెలిఫోన్ రింగ్ అవుతోంది... గణపతి బయట నుండి కూరగాయల సంచితో వచ్చాడు)

**గణ** : వస్తున్నా! వస్తున్నా! (ఫోన్ ఎత్తాడు) హల్లో... నమస్కారం అండీ ఎవరండీ మాట్లాడుతున్నారు... సార్ బాత్‌రూంలో వున్నారండీ... అమ్మగారు అర్జంట్ పన్లో వున్నారండీ... ఏంటీ అంత డబ్బున్నవాళ్ళు పన్జేయాల్సిన అవసరమేంటంటారా? అలా అడిగారు కాబట్టి ఓ మాట చెప్తాను వినండి. డబ్బుతో ఏమైనా చెయ్యగలం అనుకునేవాళ్ళు డబ్బుకోసం ఏమైనా చేసేస్తారండీ! మా అయ్యగారు కూడా అదే కోవకు చెందినవాడేనండీ! కానండీ డబ్బు ప్రారంభంలో సంతోషాన్ని, మధ్యలో దుఃఖాన్ని చివర్లో పశ్చాత్తాపాన్ని కలిగిస్తుందండీ! ఈ సత్యాన్ని ఎవరు గుర్తుపెట్టుకుంటారో వాళ్ళకు ధనం దైవంలా కాపడుతుందండీ మర్చిపోయిన వాళ్ళకది దెయ్యమై పీడిస్తుంది!... నేనాండీ! ఇంట్లో నౌకర్నండీ! పేరుకు నౌకరునైనా పవర్‌కి మాత్రం మోర్ దేన్ ఓనర్నండీ! ఇప్పుడు పెద్దవాళ్ళ ఇళ్ళలో వ్యవహారాలెట్లా ఉంటాయంటే, వాళ్ళు ప్రతిదానికీ పనివాళ్ళమీద ఆధారపడిపోతారండీ! అంచేత పవర్ నెమ్మదిగా పనివాళ్ళ చేతుల్లోకి వచ్చేస్తాదండీ! నాకు వాళ్ళు పిడికెడన్నం పెడితే నేను వాళ్ళకు బండెడు చాకిరి చేస్తుంటానండీ.. ఇంతకూ తమరెవరండీ... (అదిరిపడ్డాడు) అయ్యబాబో... అయ్యగారి మామగారా!... నమస్కారమండీ... నేను తప్పుగా ఏం మాట్లాడలేదండీ మీరేం వినలేదండీ...(ఫోన్ పెట్టేశాడు. సూర్యప్రకాశ్ ఎంటర్ అయ్యాడు)

**సూర్య** : ఎవర్రా ఫోన్ చేసింది!

**గణ** : బాబుగారండీ!

**సూర్య** : మా బాబు ఇంట్లోనే వున్నాడుగదరా!

**గణ** : మీ బాబు కాదండీ బాబూ... అమ్మగారి బాబుగారు...

**సూర్య** : మామయ్యా! మరి ఫోన్ పెట్టేశావేం!

**గణ** : నేను పెట్టలేదండీ... ఆయనే పెట్టేశారు... తమర్ని ఫోన్ చేయమన్నారండీ. (సూర్యప్రకాష్ సెల్‌తో డయల్ చేసాడు)

**సూర్య** : హల్లో... మామయ్యా నేను సూర్యాన్ని.. ఏంటి ఫోన్ చేసావట. అలాగా... మీరు అత్తయ్య కలిసివస్తున్నారా! ఓకే... ఓకే... మీ అమ్మాయికేం బ్రహ్మాండంగా వుంది....ఆ... లోపలేదో పనిలోవుంది. నే చెప్తాలే...ఆఁ! ఆఁ! బంగ్లా బాగుంది మామయ్యా... మీరొచ్చాక చూసి సెటిల్ చేసుకుందాం... ఆ!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jeevannatakam**

* * *